# అత్తగారూ - అరువు పళ్ళూ...




భానుమతీ రామకృష్ణ

ఆ రోజు మా అత్తగారి 76వ జన్మదినోత్సవం ... పాయసం, వడలూ, చేగోడీలూ, మురుకులూ, అప్పడాలూ, వడియాలుతో సహా ఆమె కిష్టమైనవన్నీ చేశాడు మా వంటయ్యరు...

మా వారు భోజనానికి లేటుగా వస్తారు గనక వారికి భోజనం కేరియర్లో తీసి పెట్టించి, మా అత్తగారు భోజనానికి కూర్చున్నారు...

ముందు పాయసం, ఆ తర్వాత వడలూ చేగోడీలూ వగైరా వడ్డించాడు వంటవాడు ... మా అత్తగారు అవన్నీ చూసి బ్రహ్మానందపడి పోయారుగాని అవన్నీ తినే మార్గం ఏదీ! - ఒక్కసారి దిగజారి పోయారు.

'యిందులో పాయసం తప్ప, నేను తినగలిగే పిండివంటలేమున్నాయిరా!' అన్నారు ఒక్క నిట్టూర్పు విడిచి.

'మీకు మురుకులూ, పకోడాలూ, చేగోడీలూ, యిష్టమని చెప్తుంటారుగదా! ...అందుకని మీ పుట్టినరోజున చేస్తే బాగా వుంటుందని చేశాను'... అన్నాడు ఎప్పుడూ పెద్దమ్మగారివి కాకా పట్టే వంటయ్యరు...

'యిష్టం మాట సరేరా! నాకు పళ్ళేవి యివన్నీ కొరకడానికి!...అసలు గారెముక్కే కొరకలేనిదాన్ని గడ్డపారల్లాంటి యీ చేగోడీ లెట్లా కొరగ్గల్ను! ... కాని చూస్తుంటే మాత్రం తినాలని నోరూరుతోంది'...అంటూ ఒక గారె తుంచి చిన్న ముక్క నోట్లో వేసుకుని, కాసేపు చప్పరించి, అప్పటికీ లాభంలేక, నోట్లోనే కాసేపు నానేసి, చిగుళ్ళతో నొక్కడానికి ప్రయత్నించారు ... కాని చిగుళ్ళ నొప్పి పుట్టి 'ఓ యమ్మ యివి తింటం నావల్ల గాదేవ్!'...అంటూ మింగేశారు...

'యివన్నీ వయసువాళ్ళూ, పలుగుల్లాంటి పళ్ళున్నవాళ్ళూ మీరే తినండి'.. అని ఆమె అంటూండగానే 'ఏమిటే అమ్మణ్ణీ! ఏవో తినమంటున్నావ్! ... మరి నేనూ వచ్చాను తింటానికి ఏమైనా పెడతావా! ... నాకూ పలుగుల్లాంటి పళ్ళున్నాయి' ... అంటూ అప్పుడే లోపలికొచ్చింది మా అత్తగారి బాల్యస్నేహితురాలు ఎనభైయేండ్ల అఖిలాండమ్మ పదహారేండ్ల పిల్లకుండే పలువరసతో పక పక నవ్వుకుంటూ...

అఖిలాండమ్మను చూసి విస్తుపోయి మా అత్తగారు ఒక్క క్షణం ఆవిణ్ణీ ఆవిడ పళ్ళనీ చూస్తూ వుండిపోయారు...

'ఏమిటే అట్లా చూస్తావు ... యివి నా పళ్ళనుకున్నావా కొంపతీసి' ...నాకంటే చిన్నదానివి నీ పళ్ళే వూడిపోతే నా పళ్ళెట్లా వుంటాయే!...యివన్నీ కట్టుడు పళ్ళు'... అని ఆవిడ చెప్తుంటే ఆవిడ పళ్ళన్నీ పరకాయించి చూస్తూ మా అత్తగారు ఎడంచేత్తో గుండె బాదుకుని 'ఓసి నీ అఘాయిత్యం కూలా! ఎంత మోసపోయానే! నీ నోట్లోవన్నీ కట్టుడు పళ్ళే!...అయినా అన్ని పళ్ళెందుకే నీకీ వయసులో!'...

'మనవి కానప్పుడు ఎన్ని పళ్ళుంటే నేమే?...అయినా కట్టుడు పళ్ళకు వయసేమిటే చాదస్తం!'...

'అసలు నీకీ ఎనభయ్యో పడిలో పళ్ళు కట్టించుకోవాలనే బుద్ధెట్లా పుట్టిందే? ...సిగ్గనిపించడంలా?...'

'సిగ్గా! ఎందుకూ!...హాయ్యో వెర్రి రాత...నిన్ను చూస్తే నాకు జాలేస్తోంది... ఆ గారెలూ, చేగోడీలూ కంచంలో ఓ పక్కన అట్లా ఎందుకనోరిస్తున్నాయ్! ...పళ్ళు లేవనేగా, ఓ పక్కకు తోసేశావ్ వాటినీ...తినాలని నీ కనిపించడంలా!... ఏం జేస్తావ్?...కొరకలేవూ, నమల్లేవూ, అందుకని యిష్టంవున్నా చంపుకోవాలన్న మాటే!...యీ వయసులో మనకేం గావాలె! హాయిగా యింత కమ్మటి భోజనం... కృష్ణా రామా అనుకుంటూ కాలక్షేపం ...యింతేగా! ... నా అవస్థ చూసి మా పెద్దాడే పంటికి పది రూపాయలు పెట్టి కట్టించాడు...'

'పంటికి పది రూపాయలే! ... మన కాలంలో మరో మూడు రూపాయలేస్తే ఒక పవర బంగారం వచ్చేది!...' అన్నారు మా అత్తగారు ఆశ్చర్యపడిపోతూ...

'ఎందుకే బంగారం! ఏం చేసుకుంటావ్! కరుక్కులాగుతావా! ... అట్లా అనుకునే యింతకాలం కడుపు కట్టుకునీ, నోరు కట్టుకునీ, ఎంతో కష్టపడ్డాను...ఆ మధ్య పళ్ళు లేనప్పుడు నా అవస్థ ఏం చెప్పమంటావ్! యిడ్లీముక్కైనా చిగుళ్ళతో నొక్కలేకపోయేదాన్ని...నా కోసం అన్నం, కూరలూ, చిమడబెట్టి మెత్తంగా వండేవాడు మా వంటవాడు...చాపల్యం కొద్దీ ఏవో గట్టి పదార్థాలు తినేదాన్ని...అవి నమలకుండా మింగడంవల్ల జీర్ణం అయ్యేది గాదు...నాకసలే అజీర్ణవ్యాధి ... డాక్టరు బిల్లు లెక్కువయిపోయినాయి... నా సదు కట్టడం కష్టంగా వుందని నా కోడలు మావాడితో చెప్పింది ... సరే ఎంతయినా బిడ్డ గదా!... నాకు పళ్ళు కట్టించాడు నీ యిష్టం వచ్చినవి తినమ్మా అని'...ఆవిడ చెప్తుంటే వంటవాడు వడలూ, పాయసం చేగోడీలూ వగైరా తెచ్చి ఒక ప్లేట్లో అఖిలాండమ్మ ముందుంచాడు ... ఆవిడ అవన్నీ కర కరా నమిలి తినేస్తుంటే ఆవిడ

నోటికేసి చూస్తున్న మా అత్తగారి నోరూ రడం మొదలెట్టింది...

'యింకో విశేషమే అమ్మణ్ణీ మాట తొస్సుపోదు...పళ్ళు లేనప్పుడు మాటే సరిగ్గా మాట్లాడలేకపోయేదాన్ని ... అసలే నాకు కోపం జాస్తి నీకు తెలుసుగా!...యిక కోపం వచ్చిందంటే నేనేం మాట్లాడుతున్నానో నాకే అర్థం అయ్యేది గాదు... అంత గందరగోళంగా తొస్సుపోయేవి మాటలు...నా మనవలు మహా ఏడిపించే వాళ్ళు...నువ్వు కూడా కట్టించుకోవే పళ్ళా! భేషుగ్గా వుంటావు!...హాయిగా అన్నీ తినొచ్చు ... అసలు చిన్నప్పుడు నీ పళ్ళు ఎట్లా వుండేవి ?...సొర గింజల్లాగా వున్నా, ముత్యాల్లా మెరిసిపోయేవి'... అవి ఆవిడంటూంటే మా అత్తగారి ముఖం ముసి ముసి నవ్వుల్తో మిస మిస లాడింది

మా అత్తగారిది బొత్తిగా బోసినోరు కాకపోయినా, ఒకదానికొకటి సంబంధం లేకుండా పొడుబడ్డ దేవాలయ స్తంభాల్లా, నాలుగు పళ్ళుండేవి ఆవిడనోట్లో... ఏదన్నా గట్టి పదార్థం నోట్లో వేసుకుంటే వున్న నాలుగుపళ్ళ మధ్యా నాలుగు స్తంభాలాట ఆడాల్సిందేగాని నములుడు పడేదికాదు... కిందిపళ్ళు ఒకటి కుతుబ్ మినారంత పొడుగ్గా వుంటే సగం కొయించే శారామన్య... పై పెదవికి దెబ్బతగుల్తోందని...వున్న నాలుగువళ్ళూ కదుల్తూనే వున్నా, ఆమె వాటిని తీయించడం ఇష్టం లేక అలాగే తంటాలుపడుతూ వస్తున్నారు చాలా ఏండ్లుగా...

అఖిలాండమ్మను చూశాక ఆమెలాగే తనూ పళ్ళు కట్టించుకుని, ఇంతకాలం తనను అవస్థపెట్టిన గట్టి పదార్థాలన్నిట్నీ కసికొద్దీ నమిలి మింగేయాలనే కోరిక కలిగిందని ఆమె ముఖం చూసి గ్రహించగలిగాను ... అఖిలాండమ్మ వెళ్ళిపోయాక మా అత్తగారు కొస్త బిడియపడుతూ 'ఏమే! నేనూ పళ్ళు కట్టించుకుంటే బాగుంటుందంటావా!... ఈ వున్న నాలుగూ వూడితే యింకా అవస్థవుతుందనే మోనే అవి ఆపోపిస్తున్నా ... అయినా వంటికి పదిరూపాయలుపెట్టి అన్నిపళ్ళు నోటినిండా కట్టించుకోడం నా కిష్టం లేదు...ఏదో కొస్త గట్టి పదార్థాలు నమల్డానికీ, మాట తొస్సుపోకుండా వుండాలికేగా! ... యిటు రెండూ, అటు రెండూ దంతాలు చాలు...ముందువేపు మూడువళ్ళు ఎక్కువ... పైనేవూ, కిందివేపూ కలిపి మొత్తం పద్నాలుగుపళ్ళు చాల్లేవే ... వంటికి పదిరూపాయలు పెడుతున్నాం గనక కొస్త వెడల్పాంటిపళ్ళు కట్టించుకుంటే సరి! 'చోటు కలిసొస్తుంది...' అని మా అత్తగారంటూంటే నా నవ్వు అణుచుకోలేక అవస్థ పడ్డాను ...మిగతా పద్దెనిమిది వళ్ళకూ నూటఎనభైరూపాయలు అఖిలాండమ్మకంటే తను ఆదాచేశానని మా అత్తగారు సంతోషపడిపోయారు...



పళ్ళ డాక్టరు ఎంత చెప్పినా వినకుండా, పద్నాలుగుపళ్ళే కట్టించుకున్నారు మా అత్తగారు పట్టుబట్టి ... ప్రతిరోజూ పళ్ళు తీసి తీసి తగిలించుకోడం అలవాట్లేక మొదట్లో మా అత్తగారికి అవస్థనిపించేది ... ఒక్కోసారి దంతాలు రెండే కట్టించడంవల్ల తినే పదార్థాలు ముందున్న మూడు పళ్ళకీ, దంతాలకీ, మధ్యనున్న అగాధంలోకి తప్పుకుని మింగుడు పడేవి... దాంతో బాటు మా అత్తగారు పళ్ళు కట్టించుకున్న సంగతి మర్చిపోయి అలవాటు ప్రకారం నోట్లో వేసుకున్నవన్నీ గుటుక్కున మింగేయడం, మళ్ళీ గుర్తువచ్చి 'హయ్యో నెత్తిరాతా నమలడం మర్చిపోయానే!'... అనుకుంటూ తన్ను తను తిట్టుకునేవారు...

'నోటి నిండా పళ్ళంటే నములాలనే గుర్తుంటుందీ ... పైనొకటి కట్టించారు...అవి వుండీ ఒకటే లేకా ఒకటే!' అంటూ నవ్వేవాడు వంటవాడు...

ఒక రోజు మా అత్తగారు బావిలో నుంచి మడి నీళ్ళు తోడుకుంటూ పొత్రలు తెల్లగా తోమలేదని పనిమనిషి మీద కేకలేస్తూ అదేదో మొరటు సమాధానం చెప్పినందుకి 'ఛీ ఛీ నోర్మూయ్! ... పళ్ళు రాలగొట్టేస్తాను ...' అంటూ బకెటు అందుకోబోయే సమయంలో ఆమె నోట్లో పళ్ళు కాస్తా వూడి బావిలో పడ్డాయి... ఆ కంగార్లో బకెటు బావిలో వదిలేసి 'ఓసేవ్! ... నా పళ్ళే!... ఆ బంగారంలాంటి పళ్ళు బావిలో పడ్డాయేవ్! నేనేం చేసేదిప్పుడూ' ... అంటూ మా అత్తగారు బావి చుట్టూ గింగిరా తిరగడం మొదలెట్టారు...

పనిమనిషి పళ్ళు ఇక్కిలిస్తూ పడీ పడీ నవ్వుకుంటూ, పరుగెట్టుకెళ్ళి వాతో

# అత్తగారూ...

చెప్పింది... నేనూ పరుగెత్తుకొచ్చే సరికి మా అత్తగారు బావి పక్క నున్న బండ మీద విచారపడుతూ కూర్చున్నారు...

'బంగారం లాంటి పళ్ళు...కట్టించుకుని నెలరోజులు కూడా కాలేదు ... ఒక్కో పన్ను పదిరూపాయలు...అన్యాయంగా బావి పాలు చేశావే'... '

అయినా ఆ పళ్ళు కట్టినవాడు దగా కోరు కాకపోతే యిట్లా తుమ్మితే వూడే ముక్కులాగా కదలతాడా!... కొంచెం గట్టిగా మాట్లాడితే పళ్ళు రాలిపోతే ఎట్లా



గూంటా'...యివి యింత లక్షణంగా కట్టుడమే కాకుండా నాకు వున్న నాలుగు పళ్ళూ పీకేశాడు దుర్మార్గుడు'...అంటూ మా అత్తగారు వాపోతూంటే గోడ చాటున పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వుతున్న పనిమనిషి నవ్వు ఆపుకుని 'మళ్ళీ కట్టించుకుంటే సరి పెద్దమ్మగారూ కళ్ళకేం భాగ్యం!' అన్నది...

'[illegible] మళ్ళీ కట్టించుకోండి ... [illegible] వాటికి అనవసరంగా బాధ పడకండి' ... అంటూ నేను ఓదార్చబోయాను...

'ఆ' మళ్ళీ కట్టించుకోడం మాటలా! ...పంటికి పదేసి రూపాయలు...బావిపాలు చేశానే! ... అంటూ మళ్ళీ తలబట్టుకున్నారు...

'పోనీ బావిలో దిగేవాళ్ళని పిల్చి పళ్ళు వెతికించి బయటికి తీయించండి పెద్దమ్మగారూ!' అంటూ సలహా యిచ్చింది పనిమనిషి—అది విని మా అత్తగారి ప్రాణం లేచొచ్చింది...

'అవునేవ్!...పిల్చుకురావే ఎవర్నినా!... నీకు పుణ్యముంటుందే!— మా అమ్మ గదూ!' అంటూ దాన్ని బతిమాలడం మొదలెట్టారు...

'అట్లనేలే పెద్దమ్మగారూ... మా యింటాయనో చెప్తాను'... అన్నది పనిమనిషి...

మధ్యాన్నం పనిమనిషి ముగ్గురు మగాళ్ళను వెంటబెట్టుకొచ్చింది... ఆజాను బాహువుల్తో గడ్డాలు పెంచుకొని ఒడ్డూ పొడుగ్గా వున్న ఆ ముగ్గుర్ని చూసి మా అత్తగారు 'వీళ్ళేనా? వీళ్ళు చూడ్డానికి కొండల్లా వున్నారే. వీళ్ళేం దిగుతారు బావిలో!... అయినా యీ కొత్త వెధవలంతా మన పనిమనిషికెట్లా తెలుసే!'— అంటూ సందేహంగా దానివేపు చూశారు...

'అది చెప్పిందిగా! దాని మొగుడికి చెప్పి ఎవర్నన్నా పిల్చుకొస్తానని!' అంటూ గుర్తు చేశాను ఆమెకు...

'ఆ...ఆ... చెప్పిందిగదూ!...అన్నట్లు దాని మొగుడు అంటుంది...వాడెక్కడా కనిపించడే!'...అంటూ మళ్ళీ పనిమనిషివేపు అనుమానాస్పదంగా చూశారు మా అత్తగారు...నాకు నవ్వొచ్చింది...వాడి గొడవ మనకెందుకు!...మనక్కావలసింది మీ పళ్ళు ...వాళ్ళు బావిలో దిగి తీసినందుకు ఎంత తీసుకుంటారో డబ్బు విషయం పనిమనిషి ద్వారా మాట్లాడండి'...అన్నాను...

'అవునేవ్!...ముందే మాట్లాడితే మంచిది'... అంటూ పనిమనిషిని కేకేశారు...

యీలోపుగా వాళ్ళు బావిచుట్టూ ఒకసారి ప్రదక్షిణంచేసి హిందీలో ఏదో మాట్లాడుకోడం మొదలెట్టారు... అంతవరకూ వాళ్ళు హిందీవాళ్ళని మాకు తెలీలేదు...మా అత్తగారూ నేనూ ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళం చూసుకున్నాం...దేశం గాని దేశంవాళ్ళు మా పనిమనిషికెట్లా దొరికారా! అని మరోసారి దానివేపు మా అత్తగారు అనుమానంతో చూశారు... పనిమనిషి మా అత్తగారి చూపు గ్రహించి 'ఎవరో ఉత్తరదేశం వాళ్ళంటమ్మా వీళ్ళూ—రైలు పడిపోయి ఎక్కడో వాళ్ళ పెట్టే బేడా అంతా పోయిందంట...పాపం అన్నా నీళ్ళూ లేకుండా అల్లాడతా మా ఆయనకి కనిపించారంట — వాళ్ళ దేశానికి తిరిగి పోయేందుకు చార్జీలకి ఏదన్నా కూలినాలి చేస్తామని రెండురోజుల్నుంచి ఆయనచుట్టూ తిరుగుతూ వున్నారంట—పొద్దున మీ పళ్ళ సంగతి చెప్పంగనే యీళ్ళని పంపాడు'—అని ముగించింది ...

'అవునే, మా ఆయన మా ఆయనంటావ్, నీ మొగుడెవడో యింతవరకూ మాకు కనిపించలేదే! అయినా యిప్పుడు వీళ్ళతో వాడెందుకు రాలేదూ!'...అన్నారు

మా అత్తగారు ఒక్క పెండలిప్పుళే ... అని విస్తుపడుతూ 'అదేంటి పెద్దమ్మ గారూ అయిన వస్తేకెళ్ళాడు... అయినేగా పొద్దున్నే వస్తానెళ్ళి వచ్చి గేటుకాడ ఒచి కొపెళ్ళాడూ!... కావాలంటే మన గూర్ఖాని వడగండి! ...' అన్నది ... గేటు బయట విషయం మా అత్తగారు తర్కించ దల్చు కోలేదు...దవ్వున శబ్దం వినిపించి ఉలిక్కి పడి తిరిగి చూశాం... ఆ ముగ్గురూ కని పించలా...పనిమనిషి ఇకా వకా నవ్వుతూ 'ఓ వంగు గూ సి సిళ కోసం ధోరణిలో

# అత్తగారూ...

ఉంటూంటే ఆ ముగ్గురూ వచ్చి ఆమె ముందు నిలబడ్డారు ... మా అత్తగారికి ముచ్చెమటలు పోశాయి...వాళ్ళెప్పు చూసింది మెల్లిగా ... ఆ చూపు తక్షణం వాళ్ళకో డబ్బులిచ్చి పంపించెయ్య మన్నట్టుంది... వాళ్ళు వెళ్ళాక మా అత్తగారు ఆ పూట మన్ను ముందు కూర్చుని దిక్కుమాలిన వెళ్ళు దొరక్కపోగా రూపాయి వదిలించాయి అంటూ ఆశ్చర్యపడ్డారు..



మాకొరమ్మా...!' అన్నాది.

బావిలో వుండే పూడంతా తీసి వెదికినా మా అత్తగారివళ్ళు దొరకలా ... కాని బావిలో సీసాలు బయటపడ్డాయి...వాళ్ళ కివ్వా ల్సిన డబ్బు ఎంతని పనిమనిషినే అడి గితే రూపాయి అన్నారు ... మా అత్తగారు గుండెలు బాదుకుంటూ, 'హయ్యో, హయ్యో రూపాయి రూపాయలే ఈ డబ్బు పెడితే అయిదు వస్తోన్నేసి గజో! ఇదేం అన్యాయం!... ఇంత కూలి అడుగుతున్నారు పిల్లా! ... అని అని

మర్నాడు ప్రొద్దుటే పేపర్లో, ఎవరో ఉత్తర హిందూస్థానంవాళ్ళు కొందరు దొంగల ముఠా వచ్చి దక్షిణదేశంలో కొన్ని ప్రాంతాల్లో పెద్ద పెద్ద దొంగతనాలు చేస్తున్నారనీ, క్రితం రాత్రి మద్రాసుకు సమీపంలో వున్న కొత్త 'కాలనీ'లో పెద్ద బంగళాలో చాలా పెద్ద దొంగతనం జరిగిందనీ, దొంగలు కత్తులు చూపించి నగలూ, డబ్బూ దోచుకెళ్ళారనీ, ఆ దొంగలు గడ్డాలు పెంచుకుని వున్నారనీ, కొందరు ముఖాలు గుర్తు తెలి యకుండా గుడ్డలతో కట్టుకున్నారనీ, నేను పేపరు చదువుతూంటే మా అత్తగారి పై ప్రాణాలు పైనే పోయాయి ... పని మనిషి పరుగెత్తుకుంటూ వచ్చి 'అమ్మా! నిన్న బావిలో దిగి పూడు తీసిన హిందీ వాళ్ళని పోలీసోళ్ళు పట్టికెళ్ళారంట' అని చెప్పింది...

మా అత్తగారు గుండె బాదుకుంటూ 'హాపురా! హాపురా! ఎంత గండం గడి చింది!...వాళ్ళే! సందేహం లేదు. వాళ్ళ గడ్డాలూ వాళ్ళ దొంగముఖాలూ చూసి నేను మొదటే సందేహించా. నువ్వి ఇప్పుడు పేపర్లో చదివిన లక్షణాలన్నీ వాళ్ళ దగ్గరున్నాయి... సందేహం లేదు ... ఎంత మోసపోయాం!... నా వళ్ళు పొడ్డైపోను దొంగలకి దోవ చూపినట్టయిందే' ... ఇల్లంతా వరదొచ్చింది చూశావే కాళ్ళా! వాళ్ళ చూపులూ, నాళ్ళూ తల్చుకుంటేనే భయంగా వుందే!... ఇంకా ఏం రాశారే! చదువు!' అంటూ తొందర పెట్టారు...

'పూర్వం గడ్డాలు పెంచుకున్న వాళ్ళని, కాషాయాలు కట్టుకున్న వాళ్ళని అనుమానించి పోలీసులు వెంటాడుతున్నా రట పేపర్లో — గడ్డాలుండి హిందీలో మాట్లాడితే వెంటనే అరెస్టు చేస్తున్నా రట...అని నేను చదువుతూంటే వంట వాడు తమిళ పేపరు పట్టుకొని పరుగెత్తు కొచ్చాడు నేను చదివే విషయం చెప్ప డానికి ... వంటవాడిని చూడగానే మా అత్తగారి గుండె గుభేలుమన్నది...' శబరి మలై వెళ్ళాలని వంటవాడు నెలరోజులుగా గడ్డం పెంచుతున్నాడు ... వాడి గడ్డం చూడగానే మా అత్తగారు గాభరా పడి పోతూ 'ఓ రేయ్! ముందా గడ్డం తీసెయ్ ... పోలీసులు గడ్డాల వాళ్ళవెంట పడుతున్నారట...' అని ఆమె చెప్తూంటే...వంటవాడు చెంపలు వాయించు కుంటూ 'శరణం అయ్యప్పా శరణం. స్వామియే శరణం' అంటూ కళ్ళు మూసు కుని భక్తిలో కెళ్ళిపోయాడు...' ఆటో మేటిగ్గా మా అత్తగారూ చెంపలేసు కుంటూనే 'భక్తికీ గడ్డానికీ సంబంధం లేదురా! ... ప్రాణంమీద కొస్తూంటే ఏం చేస్తాన్రా!...తక్షణం ఆగడ్డం తీసేసి ఒక అపరాధ కానుక వేసెయ్యి సరిపోతుంది'...

అని మా అత్తగారంటూంటే, 'అదేట్లా పెద్దమ్మగారూ! యిదేం తిరుపతి మొక్కను కున్నారా! అయ్యప్పన్ మొక్కు నిండా కష్టం'... అంటూ పళనికి మొక్కుకున్న మా పనివాడు అయ్యరుకంటే పొడుగ్గా పెరిగిన గడ్డంతో ప్రవేశించాడు ... వాడిని చూసి మా అత్తగారికి మరి కొన్త మతి పోయింది...

'ఒరేయ్ నువ్వెందుకురా గడ్డం పెంచావ్'... అని అడిగారు మండిపడుతూ.

'పళని సుబ్రమణ్యేశ్వరస్వామికి మొక్కుకున్నానమ్మా' అన్నాడు.


'మీ మొక్కుబళ్ళు మా పీకలమీదికి తెచ్చేట్టున్నాయిరా! ... ముందు మీరా గడ్డాలు తీసేసి ఏమన్నా మొక్కోండి... లేకపోతే మా యింట్లోనే దొంగల ముఠా వుందని పోలీసులు అనుమానిస్తారు'... అని ఆమె ఖంగారుపడుతూంటే అప్పుడే పోర్టికోలోకి కారు తీసుకొచ్చిన డ్రైవర్ సింగ్ మా అత్తగారి కంటపడ్డాడు ... సింగ్‌నీ, అతని దండకారణ్యంలాంటి దాడీనీ చూసి ఆమె గాభరా చెప్పడానికి వీల్లేదు... ఇంటి నిండా దాడీలవాళ్ళే ... పోలీసులు వాళ్ళని తరుముకొస్తున్నట్లే ఆమె గాభరాపట్టం మొదలెట్టారు...

'మీ దాడీలు మండిపోనూ...మా కెక్కడ దాపరించార్రా!' ... అంటూ తలబట్టుక్కూర్చున్నారు కాసేపు...

వంటవాడు అయ్యప్ప కొండ కెళ్ళాలనీ, ఆ యాత్ర చాలా కఠినమైనదనీ, ఆ దర్శనమే చాలా గొప్ప అదృష్టమనీ, ఆ స్వామి దర్శనంతో మరుజన్మ వుండదనీ హరిహర పుత్రుడయిన అయ్యప్పన్‌గాథలు వర్ణించి వంటవాడు చెబుతూంటే, మా అత్తగారు పరవశంతో 'ఆహా! ఆహా! ఎంత పుణ్యాత్ముడవయ్యా! నీ దర్శనంతోనే మా జన్మలు తరిస్తాయి...నీవు వెళ్ళి రావాలనుకోడం మా అదృష్టం!...'అంటూ బ్రహ్మానందపడిపోయి -వంటవాడినే సాక్షాత్తూ అయ్యప్పన్‌స్వామి అనుకొని గౌరవిస్తూ వచ్చారు నెలరోజులుగా... అటువంటి వంటవాడు ఆరోజా పేపరు చూసింది మొదలు మా అత్తగారికి పరమ శత్రువులా కనిపించడం మొదలెట్టాడు...

ఆరోజా రాత్రి పన్నెండుగంటలకు మా యింటికి కొంతదూరంలో అయ్యప్పన్ భజనలు జరుగుతున్నాయనీ, వెళ్ళి చూసి వస్తామనీ నా దగ్గర—రహస్యంగా చెప్పి పెద్దమ్మగారికి తెలీనివ్వద్దనీ, బతిమాలుకుని, రాత్రి భోజనాలయ్యాక ఎవరికంటా బడకుండా వంటవాడూ, పనివాడూ, బయటికెళ్ళిపోయారు...

తెల్లవారుజామున వస్తామన్న వంటవాడూ పనివాడూ తెల్లవారి తొమ్మిది గంటలయినా రాలేదు... మా అత్తగారు మొదలెట్టారు... 'దొంగవెధవలు... రాత్రి ఏ సినిమాకో వెళ్ళుంటారు... పోలీసులు పట్టుకొనుంటారు... లేకపోతే యింతసేపు


కొంచెము సేపు ముందు ఆమె ఎంతో ఎక్కువ దగ్గుతో బాధపడిందంటే మీరు నమ్మతారా?
అప్పుడు ఆమె గ్లైకోడిన్ ను త్రాగింది. దానితో ఆమె దగ్గు త్వరగా తగ్గిపోయింది.

దగ్గును అదుపులో పెట్టుటకు గ్లైకోడిన్ లా
ఏమందూ పనిచేయదు!

అధునిక వైద్య శాస్త్రరీత్యా అంగీకారము పొందిన గ్లైకోడిన్ యొక్క ఫార్ములా
దగ్గును అన్ని పీడిత భాగములనుండి ఎలా పోగొట్టి మీకు
ఉపశమనము కలిగిస్తుందో చూడండి:

గొంతుకలో—
కఫమును విడదీసి,
గొంతుక గరగరలాడుటకు
ఉపశమనము కలిగించును

ఉపిరి తిత్తులలో—
అడుపడిన ద్రవములను, వీని
తీసివదలించి, దగ్గును అపును



మెదడులో—
దగ్గు రిఫ్లెక్స్‌ను అదుపులో
పెట్టును

గుండెలో—
బిగుసుకు పోయిన
నరములను సడలించి,
ఊపిరి పలిపేలా చేయును,



గ్లైకోడిన్
టెర్పి వసాకా
దగ్గుకు అధికాధికముగా అమ్మకమగుచున్న
యింటి మందు
Alembic
అలెంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ లి., బరోడా-3.

everest/352a/ACW

# అత్తగారూ...

నిక్కడుంటారు! ... నీకైనా చెప్పివెళ్లాలంటే!...' అని ఆమె నన్నడుగుతూండగానే ఘూర్కావాడు పరుగెత్తుకొచ్చి వంటవాడినీ, పనివాడినీ యిద్దరు పోలీసులు పట్టుకొచ్చారని చెప్పాడు... ఒక్క క్షణం మా అత్తగారి గుండె ఆగినట్లయింది... 'లోపలికి వదలమంటారా!... పోలీసులు మీతో మాట్లాడాలంటున్నారు'... అన్నాడు ఘూర్కా.

'ఒద్దొద్దు!...నువ్వు నోరు మూసుకుని వూరుకో... ఏం మాట్లాడకు... నేనే గేటుదగ్గిరికొచ్చి వాళ్లతో మాట్లాడతాను ...'అంటూ ఆమె గబగబా గేటు దగ్గిరి కెళ్లారు...

ఆమెను చూడగానే 'అమ్మా పెద్దమ్మగారూ రక్షించండి...మీ వంటవాడినని చెప్తే దొంగలముఠా వాడి నంటున్నారు' ... అని వంటవాడు వాపోతుంటే త్రికాలజ్ఞాని మా అత్తగారు చూచావా! నే చెప్పింది జరిగింది! ... అన్నట్లు నా వైపు చూశారు ఒక్క సెకండ్...టక్కున వంటవాడి వైపు తిరిగి,

'ఎవడ్రా నువ్వు!...నువ్వు మా వంటవాడి వెందుకవుతావ్! ...' అన్నారు మా అత్తగారు... 'ఆ!' ... అంటూ వంటవాడితోబాటు నేను కొయ్యబారి పొయ్యాను ఒక్కక్షణం ... పోలీసులు వంటవాడినీ అతని గడ్డాన్నీ గుడ్రుమని చూశారు ... వంటవాడు గుడ్లు తేలేసి 'అయ్యో! యిదేం అన్యాయం! ... పెద్దమ్మగారూ మీరేనా మాట్లాడేది! ... నేను మీకు తెలీదా!...'

'ఛా ఛా! నువ్వెవరో మాకేం తెలుసు! ...మా వంటవాడికి గడ్డంలేదు...వీడెవడో దొంగవెధవండీ!' ... అని మా అత్తగారంటూంటే పోలీసులు 'మరి వీడు మీ పనివాడి నంటూ నిన్న అర్ధరాత్రి యిద్దరూ కలిసి వస్తున్నారు!... చెప్పండి వీడు మీ పనివాడేనా!' ... అంటూ అసలే భయస్తుడు, అందులోనూ పోలీసులమధ్య గడ గడ వణుకుతున్న పనివాడు పళనిని ముందుకు లాగారు ... 'అబ్బే! ...వీడూ మాకు తెలీదు ... మా పనివాడికి గడ్డం లేదు...వీళ్లెవళ్లో దొంగ వెధవలు ... మా పనివాళ్లు అర్ధరాత్రి వూరుమీ దెందుకు తిరుగుతారూ!' ... అని ఆమె అంటూంటే...అంతవరకూ నోరు తెరవని పళని నావైపు జాలిగా చూస్తూ 'చిన్నమ్మగారూ మీరైనా చెప్పండి!... రక్షించండి! అని ఏడుస్తున్న వాడివీపుమీద ఒక్కటి తగిలించాడు పోలీసు...నేను బాధపడి లాభం లేదు...మా అత్తగారి పరువు దక్కించాలి మరి...

'అయితే వీళ్ళు మీ యింటి పనివాళ్ళు కాదన్నమాట!...అరి దొంగ రాస్కెల్స్!... ఎంత నాటకం ఆడారు!...' అంటూ వాళ్లను మళ్లీ రెండు తగిలించబోతూంటే అప్పుడే డ్యూటీలో కొస్తున్న సింగ్ పరుగెత్తుకొచ్చి పోలీసుల కడ్డు నిలిచాడు 'ఏమిటీ గలాటా!' అంటూ...సింగ్‌ని అతని దాడీని అనుమానంగా పోలీసులు ఎగాదిగా చూట్టం మా అత్తగారు గమనించారు...

'డ్రైవరయ్యా! డ్రైవరయ్యా! నువ్వైనా చెప్పు యీ పోలీసుల్తో మేమీ యింటి పనివాళ్ళమని'... అంటూ సింగ్ కాళ్ళమీద పడ్డారు పనివాడూ వంటవాడూ.

'యితను మీ డ్రైవరా!' అంటూ మా అత్తగార్ని అడిగారు పోలీసులు...

'శ్రీరామచంద్రా!.. వీడు మా డ్రైవ రెందుకవుతాడూ!...మా డ్రైవరుకు గడ్డం లేదూ మీసం లేదూ...అయినా వీళ్ళందరి వివరాలూ మమ్మల్నెందు కడుగుతారూ!... వాళ్ళని తీసుకెళ్లి ఏమన్నా అడుక్కోండి ఎక్కడన్నా పొండి...మాకేం సంబంధం లేదు'...అంటూ గేటు మూసెయ్యమని ఘూర్కాతో చెప్పారు మా అత్తగారు... సింగ్‌కి ఎక్కడలేని కోపం వచ్చింది...

గేటు మూయబోతున్న ఘూర్కాని అవతలకి తోసేసి 'వారేవా! పెద్దమ్మగారూ! నేను మీ డ్రైవర్ కాదూ! — 'వీళ్లు మీ వంటవాడూ పనివాడూ కాదూ!... పోలీసులకు భయపడి యింత వచ్చి అబద్ధం చెప్తారా! ... వుండండి అయ్యగార్ని పిల్చుకొస్తాను'...అని వాడు లోపలికి పోతూండగానే లోపల్నుంచి 'సింగ్' అంటూ మావారి కేక వినిపించింది...

'వచ్చాను సార్! ... అంటూ సింగ్ లోపలికి పరుగెత్తాడు – మరుక్షణం 'పళనీ! అయ్యర్!... అంటూ మావారు పిలవడం వినిపించింది... 'అయ్యా యిదో వస్తున్నాం' ... అంటూ వంటవాడూ పనివాడూ పోలీసుల్ని ఒక్కతోపు తోసి సింగ్ వెనకాలే పరుగెత్తారు ... పోలీసులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని మా అత్తగారి వేపు అనుమానంగా చూశారు...

ఇంక వాళ్ల ఎదటనిలబడ్డానికి ముఖం చెల్లక మా అత్తగారు నా వైపు తిరిగి 'అబ్బాయి లేచాడుగా! వీళ్లతో వాడే మాట్లాడతాడులే — మనకెందుకొచ్చిందీ వెధవ సంత...' అని ఆమె అంటూండగానే పనిమనిషి పరుగెత్తుకొచ్చి 'పెద్దమ్మగారూ! పెద్దమ్మగారూ! మీకో మంచి తమాషా చూపిస్తాను!...తొందరగా రాండి' అంటూ సంతోషంతో ఒళ్లుమర్చిపోయి మా అత్తగారి చెయ్యిపట్టుకుని గబగబ లాక్కెళ్లింది...

బావిలోంచి తీసిపోసిన పూడుమట్టిలో ఒక్కసారి తళుక్కున మెరిశాయి మా అత్తగారిపళ్లు...

'నా పళ్లేవ్!... దొరికాయ్! ... హమ్మయ్యా! యాభైరూపాయలు యీ మన్నులో పోశానే అని బాధపడ్డాను ... ఎట్లా కనిపించాయే నీకూ!' అని అడిగారు మా అత్తగారు పనిమనిషిని...

'గుడ్డలుతికిన నీళ్లు ఆ మన్ను మీద యిసిరిపోశానమ్మగారూ! ఆ బురదలో తళుక్కుమన్నాయి మీ పళ్లు...'

'పోన్లే. నీవల్లనే బావిలోపడ్డాయ్ మళ్లీ నీవల్లనే దొరికాయ్ నాపళ్లు... అదే పదివేలు...ఒరేయ్ పళనీ!... శబరీ! నా పళ్లు దొరికాయిరా!...' అంటూ సంతోషాతిశయంతో కేకేశారు...

వంటవాడు శబరీ, పనివాడు పళనీ, వచ్చి ఎదురుగా నిలబడి 'ఎవరమ్మా మీరూ! ... మీ పళ్లేమిటీ!... దొరకడమేమిటీ!... అసలు మీరెవరు!...మాకు తెలిదే! మా పెద్దమ్మగారికి పళ్లు లేవు...' అన్నారు యిద్దరూ ఒకేసారి...ఆ సమయంలో మా అత్తగారి ముఖం చూళ్లేక, నేను లోపలికి తప్పుకున్నాను మెల్లగా... ●

